నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం | 02 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

# అనుమతులు లేని లేఅవుట్‌లపై అధికారుల చర్యలు




**బోగోలు, మేజర్‌న్యూస్ :**
బోగోలు మండలం మేజర్ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన సుమారు 10 అనుమతులు లేని లేఅవుట్‌లపై శనివారం మండల పరిషత్ అధికారులు చర్యలు చేపట్టారు. నుడా అనుమతులు లేకుండా లేఅవుట్‌లు ఏర్పాటు చేశారని ఫిర్యాదు రావడంతో లే అవుట్‌లో నిర్మాణాలను అడ్డుకున్నట్లు ఈవోపీఆర్డి నయాంతాజ్ హాసన్ తెలిపారు. పూర్తి స్థాయిలో లేఅవుట్ అనుమతులు పొంది, లేఅవుట్లు ఏర్పాటు చేసుకోవాలని.. లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. వారితోపాటు బోగోలు ఎంపీడీఓ సుబ్రమణ్యం, గ్రామ పంచాయతీ కార్యదర్శి జహీర్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్‌పై
# నారాయణ, కోటంరెడ్డి చర్చలు



- నారాయణ ఎవరిని అభ్యర్థిగా నిర్ణయించిన మద్దతిస్తామని కోటంరెడ్డి ప్రకటన
- ప్రజా సమస్యలతో పాటు కొన్ని కీలక అంశాలను ప్రస్తావించిన కోటంరెడ్డి సోదరులు

2లో..

## ‘ఎర్రవనం’లా మారిన
# సింహపురి

- ఘనంగా ప్రారంభమైన సీపీఎం 27వ రాష్ట్ర మహాసభలు
- ప్రాంగణానికి సీతారామ్ ఏచూరి పేరు
- 45 ఏళ్ల తర్వాత మళ్లీ నెల్లూరు గడ్డపై..
- హాజరైన రాష్ట్ర, జాతీయ మహామహులు




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరులో సీపీఎం 27వ రాష్ట్ర మహాసభలు శనివారం ప్రారంభమయ్యాయి. ఉద్యమాలకు పుట్టినిల్లు అయిన నెల్లూరు నుంచే పుచ్చలపల్లి సుందరయ్య కమ్యూనిస్టు పార్టీకి, సీపీఎంకు సారథ్యం వహించారు. 13 ఏళ్ల చిరుప్రాయంలోనే స్వాతంత్రోద్యమ భావాలతో సాగిపోయారు. ఆయన పుట్టిన గడ్డపైన మహాసభలను పార్టీ సీనియర్ నాయకులు పి.మధు జెండా ఆవిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాకారులు విప్లవ గీతాలను ఆలపించారు. అఖిల భారత నాయకత్వానికి, అతిరథులకు, పరిశీలకులకు, ప్రతినిధులందరికీ వేదికపై స్వాగతం పలికారు. ఈ ప్రారంభ సభకు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ.గఫూర్ అధ్యక్షత వహించారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఏ.బేబి, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రాఘవులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి, కామ్రేడ్ బి.వెంకట్, కామ్రేడ్ హేమలత, పార్టీ సీనియర్ నాయకులు పి.మధు సభా వేదికపై ఆశీనులయ్యారు. ఇటీవల చనిపోయిన కామ్రేడ్ మృతవీరులకు సభికులంతా ముందుగా నివాళులర్పించారు. ఈ మహాసభలు 3వ తేదీ వరకు నెల్లూరులో జరుగనున్నాయి. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ(ఎం) వరుసగా వివిధ రాష్ట్రాల్లో మహాసభలను నిర్వహిస్తూ.. రాష్ట్ర కార్యదర్శులను ఎన్నుకుంటూ వస్తుంది. అన్ని రాష్ట్రాల్లో మహాసభలు ముగిసిన తర్వాత జాతీయ మమహాసభలు నిర్వహించను న్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లాలో సీపీఎం మహాసభలకు ముస్తాబైంది. ఈ మహాసభలకు రాష్ట్రం నలుమూలల నుండి

-మిగతా 2లో

## వైస్ చైర్మన్‌ల పదవులకు
# పోటీకి సిద్ధం

అభ్యర్థులు ఖరారు.. విప్ జారీకి సిద్ధం



లోపల పేజీలో

## సంక్షేమం.. అభివృద్ధి
# చంద్రబాబుకే సాధ్యం



7లో..

- అవ్వా తాతలకు ఆర్థిక భరోసా కోసమే 3 వేలున్న పెన్షన్ మొత్తాన్ని 4 వేలకు పెంచారు
- భావితరాల బంగారు భవిష్యత్తు కోసం చంద్రబాబు కష్టపడుతున్నారు
- అక్కా చెల్లెళ్లకు మూడు సిలెండర్లు ఇస్తామన్న మాటను నిలబెట్టుకున్నాం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

## కేంద్ర బడ్జెట్‌పై
# ఎంపీ వేమిరెడ్డి హర్షం



- బడ్జెట్‌లో పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల సంక్షేమానికి పెద్దపీట
- కేంద్ర పద్దులో ఏపీకి ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరం, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు
- అన్ని వర్గాలకు సమన్యాయం చేసే ‘డ్రీమ్ బడ్జెట్’ ఇది

వివరాలు 07లో

## పేద విద్యార్థుల కోసం అత్యున్నత ప్రమాణాలతో
# నాలుగు విద్యాసంస్థలు



- 2 వేల మంది విద్యార్థులకు కార్పొరేట్ తరహా వసతుల తో విద్యాబోధనకు శ్రీకారం
- నెల్లూరులో వీఆర్ హైస్కూల్‌లో ఏర్పాటు
- నర్సరీ నుంచి ఇంటర్ వరకు విద్యాబోధన
- రూ.2 కోట్లతో మున్సిపల్ పాఠశాలల్లో జిమ్, ఆట వస్తువుల ఏర్పాటు
- రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ

2లో

# పేద విద్యార్థుల కోసం అత్యున్నత ప్రమాణాలతో.. నాలుగు విద్యాసంస్థలు

- 2 వేల మంది విద్యార్థులకు కార్పొరేట్ తరహా వసతులతో విద్యాబోధనకు శ్రీకారం
- నెల్లూరులో వీఆర్ హైస్కూల్‌లో ఏర్పాటు నర్సరీ నుంచి ఇంటర్ వరకు విద్యాబోధన
- రూ.2 కోట్లతో మున్సిపల్ పాఠశాలల్లో జిమ్, ఆట వస్తువుల ఏర్పాటు
- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని పేద విద్యార్థుల కోసం అత్యున్నత ప్రమాణాలతో నాలుగు విద్యాసంస్థలను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. శనివారం మధ్యాహ్నం నగరంలోని సంతపేట ఆదర్శ ఉన్నతపాఠశాలను మున్సిపల్ అధికారులతో కలిసి మంత్రి సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. మంత్రి లోకేష్ ఆలోచనల మేరకు రాష్ట్రంలో కార్పొరేట్ తరహా విద్యను పేదలకు అందించేందుకు కార్పొరేట్‌కు ధీటుగా నాలుగు విద్యాసంస్థలను నెలకొల్పనున్నట్లు చెప్పారు. ఇందులో నెల్లూరు విఆర్ హైస్కూల్‌ను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఒక్కొక్క విద్యాసంస్థలో సుమారు 2వేల వరకు విద్యార్థులకు విద్యాబోధన చేసేలా ప్రణాళిక రూపొందించామని, విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనంతో పాటు అత్యాధునిక సౌకర్యాలు, యూనిఫాం, బుక్స్ ఉచితంగా అందించేలా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యాబోధన చేస్తామన్నారు. అలాగే 2 కోట్ల రూపాయలతో నెల్లూరు నగరంలోని మున్సిపల్ హైస్కూళ్లలో జిమ్, ఆట వస్తువులను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. తొలుత సంతపేట మోడల్ స్కూల్, నవాబుపేటలోని బీవీఎస్ బాలికల హైస్కూల్‌లో ఈ క్రీడా పరికరాలు, జిమ్ ఎక్విప్‌మెంటు అమర్చనున్నట్లు చెప్పారు. 48 గంటల్లోగా సంతపేట మోడల్ స్కూల్ వెనుకవైపున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, బాస్కెట్‌బాల్, వాలీబాల్, క్రికెట్ ఆటల ఏర్పాటుకు అవసరమైన విధంగా తీర్చిదిద్దేందుకు వారంలోగా నివేదిక అందించాలని మున్సిపల్ అధికారులను మంత్రి ఆదేశించారు. ఆ మేరకు ఈ పాఠశాలలో క్రీడలకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టనున్నట్లు మంత్రి చెప్పారు. మార్చినెలాఖరులోగా అన్ని మున్సిపల్ పాఠశాలల్లో జిమ్, క్రీడా పరికరాల ఏర్పాటు ప్రక్రియ పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట సంతపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు తదితరులు ఉన్నారు.

## వైస్ చైర్మన్‌ల పదవులకు పోటీకి సిద్ధం

### అభ్యర్థులు ఖరారు.. విప్ జారీకి సిద్ధం

**బుచ్చిరెడ్డిపాళెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డి పాళెం మునిసిపాలిటీ వైస్ చైర్మన్ల పదవుల పోటీకి సంబంధించి బిఫామ్, నామినేషన్, విప్ జారీ తదితర అంశాలపై మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డితో జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ మంత్రి,రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కౌన్సిలర్లతోపాటు కలిసి చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బుచ్చిరెడ్డిపాళెం మునిసిపాలిటీ వైస్ ఛైర్మన్ ఎన్నికల్లో పోటీ చేయడం ఖాయమన్నారు. 3న జరగబోయే ఎన్నిక ప్రజాస్వామ్యానికి, అప్రజాస్వామ్యానికి మధ్య జరుగుతుందని భావిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా మనసు మార్చుకుని ఏ పార్టీ నుంచి ప్రజల చేత ఎన్నుకోబడ్డారో.. ఆ పార్టీకి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుతారని నమ్ముతున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వీరి చలపతిరావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, బుచ్చి మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్ రెడ్డి, కోవూరు మండల పార్టీ అధ్యక్షులు అత్తిపల్లి అనూప్ రెడ్డి, మొర్ల భరత్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

### డిప్యూటీ మేయర్‌పై

## నారాయణ, కోటంరెడ్డి చర్చలు

- నారాయణ ఎవరిని అభ్యర్థిగా నిర్ణయించిన మద్దతిస్తామని కోటంరెడ్డి ప్రకటన
- ప్రజా సమస్యలతో పాటు కొన్ని కీలక అంశాలను ప్రస్తావించిన కోటంరెడ్డి సోదరులు
- సానుకూలంగా స్పందించిన నారాయణ
- సుమారు 55 నిమిషాల పాటు సాగిన భేటీ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గిరిధర్ రెడ్డి తదితరులతో శనివారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి అనేక ప్రజా సమస్యలతో పాటు పలు కీలక సమస్యలను నారాయణ దృష్టికి తీసుకొని వచ్చారు. ప్రజలపై వేసిన పన్నులతో పాటు ప్రైవేటు స్థలాల్లో కార్పొరేషన్ ఉన్నతాధికారి పేరుతో వెలసిన స్వాధీన బోర్డులపై కోటంరెడ్డి ప్రశ్నించారు. దీనిపై మంత్రి నారాయణ మాట్లాడుతూ కార్పొరేషన్ అధికారుల వ్యవహార తీరు పట్ల ఆయన కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటివి పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ అంశంపై చర్చించారు. గతంలో మైనార్టీ వ్యక్తి డిప్యూటీ మేయర్ గా ఉండటంతో ఈసారి మైనారిటీకి ఈ పదవి ఇవ్వాలా.. లేదా.. ఓసీలకు కేటాయించాలా.. అనే అంశంపై చర్చించారు. సుమారు 55 నిమిషాల సేపు సహృద్భావ వాతావరణంలో చర్చలు సాగాయి. మంత్రి నారాయణ కోటంరెడ్డి సోదరుల మధ్య విభేదాలంటూ పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. కానీ ఇరువురి మధ్య చర్చల్లో ఎక్కడా విభేదాల మాటే కనిపించలేదు. ఎంతో ఆహ్లాదకరంగా సుమారు 55 నిమిషాల పాటు నెల్లూరు రూరల్‌తో పాటు వివిధ అంశాలను వారు చర్చించుకున్నారు. డిప్యూటీ మేయర్‌కు సంబంధించి పలు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి నారాయణ ఎవరిని అభ్యర్థిగా నియమించిన తాము మద్దతు పలుకుతామని ప్రకటించారు.

# ‘ఎర్రవనం’లా మారిన ‘సింహపురి’









*(మొదటి పేజీ తరువాయి)*

500 మంది ప్రతినిధులు, మహామహులు హాజరవుతున్నారు. ఆలిండియా నాయకులు బృందాకరత్, ఎంఏ బేబి, బీవీ రాఘవులు, ఆర్.అరుణ్‌కుమార్ తదితరులు హాజరయ్యారు. ఆలిండియా నాయకులు, రాష్ట్ర నాయకత్వంతోపాటు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి పాల్గొన్నారు. ఈ ప్రారంభ సభకు ప్రతినిధులతో పాటు నెల్లూరు ప్రముఖులు కూడా పాల్గొన్నారు. నెల్లూరు వేదికగా రాష్ట్రంలోని ఐదు ప్రాంతాల నుంచి పలు అంశాల మీద ఐదు యాత్రలతో ప్రజలు కదిలివచ్చారని శ్రీనివాసరావు తెలిపారు. 27వ రాష్ట్ర మహాసభ వేదికపై ఎంఏ.బేబి ప్రారంభోపన్యాసం చేశారు. కేంద్రంలో ఉన్న బీజేపీతో జత కట్టి ఏపీలో అధికారంలోకి వచ్చిన టీడీపీ, జనసేనలు భారతదేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని అంటున్నారనీ, వాస్తవంగా సామాన్యుల అభివృద్ధి ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఇదే ఎనిమిదేళ్ల కాలంలో అదాని, అంబానిల ఆస్తులు లక్షల కోట్ల రూపాయలు పోగయ్యాయన్నారు. ఇదే బీజేపీ కార్పొరేట్ మతోన్మాద రాజకీయ విధానం అని తెలిపారు. మోడీ ప్రభుత్వం మూడు ‘ఎం’లు, మూడు ‘సీ’లతో నడుస్తుందన్నారు. మొదటి ‘ఎం’ మనీ మేనేజ్‌మెంట్, రెండవ ‘ఎం’ మీడియా మేనేజ్‌మెంట్, మూడవ ‘ఎం’ మజిల్ ఎటాక్ అని చెప్పారు. మొదటి ‘సి’ కమ్యూనలిజం (మతోన్మాదం), రెండవ ‘సి’ క్యాస్ట్, సబ్ క్యాస్ట్ డివిజన్ పాలిటిక్స్, మూడవ ‘సి’ సెంట్రల్ ఏజెన్సీ మిస్ యూజ్ అని వివరించారు. హక్కులు కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ నియంతృత్వంపై చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సమాధానం చెప్పాలన్నారు. మతోన్మాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాలకు కేంద్రం ఇవ్వాల్సిన వాటాల పంపకాల్లో చాలా వ్యత్యాసాలున్నాయన్నారు. రాష్ట్రానికి దక్కాల్సిన వాటాను టీడీపీ, జనసేనలు రప్పించుకోవాలన్నారు.

రాష్ట్ర మహాసభకు హాజరైన సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ప్రసంగిస్తూ.. గత 11 సంవత్సరాల కాలంలో దేశానికి బీజేపీ ప్రభుత్వం చేసిందేమీ లేదని, ఒక్క మౌలిక సమస్యను కూడా పరిష్కరించలేదన్నారు. భారతదేశంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల భావజాలాన్ని సైద్ధాంతికంగా, రాజకీయంగా ఎదుర్కోగల శక్తి ఒక్క కమ్యూనిస్టులకు మాత్రమే ఉందని తెలిపారు. గత ప్రభుత్వంలో వైఎస్.జగన్ ఏకపక్ష ధోరణితో వ్యవహరించి రాష్ట్రాన్ని దివాలా తీయించారని తెలిపారు. ఆర్థికంగా దివాలా తీశాం, అప్పులు పుట్టడం లేదని చంద్రబాబు చెబుతున్నారని, అధికారానికి ముందు వాగ్దానాలిచ్చి, అధికారం వచ్చాక వాగ్దానాలు నిలబెట్టుకోవడానికి డబ్బులేవని చంద్రబాబు ఇలా చెప్పడం సమంజసమా అని ప్రశ్నించారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా,పెద్ద ఎత్తున పోరాటాలకు ఐక్యంగా సమాయత్తం కావాలని రామకృష్ణ పిలుపునిచ్చారు.అంబానీ, ఆదానిలకు లొంగిపోయి రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం పని చేస్తోందని, దీనికి వ్యతిరేకంగా కలసి పోరాటాలు చేయాలని కోరారు.

రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రసంగిస్తూ.. రాష్ట్ర పరిస్థితిపై పార్టీ తీర్మానం గురించి వివరణ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రజా సమస్యలన్నిటిపై వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమంలో అంతా కలిసికట్టుగా పోరాడాలని వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, ప్రజలను అప్పుల బాధల నుండి ఎలా గట్టెక్కించాలో వారి జీవన ప్రమాణాన్ని ఎలా పెంచాలో ఆలోచించకుండా వారి మీద భారం మోపుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక హోదాను ఎందుకు తేలేకపోతున్నారని ప్రశ్నించారు. కులాల మధ్య చిచ్చు పెట్టి, దేవాలయాలను రాజకీయ కేంద్రాలుగా మార్చి, దేవుడిని వ్యాపార వస్తువుగా మార్చి ఎలాగైనా అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని బీజేపీ కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని వివరించారు.

# రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం



- రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం
- 6వ డివిజన్లో పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి
- ఒకటో తేదీన 68 లక్షల మందికి పింఛన్లు అందజేత
- త్వరలో తల్లికి వందనం ఉచిత బస్సు, రైతు భరోసా పథకాల అమలు
- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో ఎలాంటి విభేదాలు లేవు
- నిరుపేదలను ఇబ్బంది పెట్టకుండా పన్నుల వసూళ్లు చేయాలని ఆదేశాలు : మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రజల సహకారం కూడా అవసరమని, వారు కట్టే పన్నుల వల్లే అభివృద్ధి సాధ్యమవుతుందని, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. శనివారం నెల్లూరు నగరంలోని ఆరో డివిజన్ పరిధిలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణకు స్థానిక నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతినెల ఒకటో తారీఖున క్రమం తప్పకుండా రాష్ట్రవ్యాప్తంగా 68 లక్షల మందికి పింఛన్లను అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెల్లవారుజామున 6 గంటల నుండి సాయంత్రం లోగా 90 శాతం మందికి పైగా పింఛన్లను అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఖజానా పూర్తిగా ఖాళీ అయిందని, ఆదాయ వనరులన్నీ గత ప్రభుత్వం చేసిన అప్పులు తీర్చడానికే సరిపోతున్నాయన్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీల మేరకు ఒకటొకటిగా అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదాయ వనరులను సక్రమంగా వినియోగించుకోకుండా ఇష్టా రాజ్యాంగ వ్యవహరించారని విమర్శించారు. ముఖ్యంగా యువతను పట్టించుకోకుండా వారి భవిష్యత్తుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయలేదన్నారు. 2014-19లో తాను మంత్రిగా ఉన్న సమయంలో ఎలాంటి పనులు పెంచకుండా బకాయిలను మాత్రమే కట్టించుకోవడం జరిగిందన్నారు. నేడు పింఛన్ల పంపిణీలో భాగంగా ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు బెడ్ మీద ఉన్న పేషెంట్లకు 15 వేల రూపాయలు, వికలాంగులకు 6వేలు, వృద్ధులకు 4వేలు చొప్పున పింఛన్లను పెంచి అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల కోసం ప్రభుత్వం 34 వేలకోట్లను ఖర్చు చేస్తుందన్నారు. అలాగే ఈ విద్యా సంవత్సరం ముగిసేలోగా విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అందిస్తామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉచిత గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు, రైతులకు 25వేల రూపాయలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తారీఖునే జీతాలు వారి బ్యాంకు ఖాతాల్లో పడేలా చూస్తున్నామన్నారు. గత ప్రభుత్వం మా మీద కక్షతో ఉద్యోగులను, సామాన్య ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని గుర్తు చేశారు. యువతకు ఉద్యోగ ఉపాధిక అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రానికి 7లక్షల కోట్ల పెట్టుబడును తీసుకొచ్చి అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నెల్లూరు నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని 2014లో 2500 కోట్లతో నెల్లూరును అభివృద్ధి చేశామన్నారు. నెలాఖరులోగా 20 పార్కుల్లో జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా వైసిపి ప్రభుత్వం నుడ పరిధిలో విచ్చలవిడిగా లేఔట్లకు అనుమతులు మంజూరు చేశారని, అడ్డదారుల్లో అనుమతులు ఇవ్వడం మూలంగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందన్నారు. భవన అనుమతులను సరళ తరం చేసేందుకు తాను ఇప్పటివరకు పదిసార్లు ఆయా బిల్డర్లతో సమావేశాలు నిర్వహించి 40 అడుగుల రోడ్డు అనుమతులను 30 అడుగులకు కుదించి భవన నిర్మాణదారులకు మేలు చేకూర్చామన్నారు. ఇప్పటివరకు భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణాలు, లేఔట్లకు 18 రకాల నిబంధనాలను సడలించడం జరిగిందని, ఇతర రాష్ట్రాలలో ఏ విధంగా ఉన్నాయో వాటిని అధికారులు అధ్యయనం చేసి అనుమతులు సరళ తరం చెయ్యడం జరిగిందన్నారు. అడ్డదారుల్లో అనుమతులు లేకుండా ఇల్లు కట్టాలంటే కుదరదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని, దీనిపై గతంలో కూడా ఎంతో చర్చించడం జరిగిందని ఆయన చెప్పిన విషయాల్లో ఎలాంటి తప్పు లేదని పేదవారిని నిరుపేదలను ఇబ్బందులు పెట్టకుండా పన్నులు వసూలు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. కొందరు దాన్ని వక్రీకరించి అనవసరమైన రాద్ధాంతం సృష్టిస్తున్నారని మంత్రి చెప్పుకొచ్చారు.నుడా చైర్మన్ కోటం రెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. గతంలో వైసిపి విధ్వంస పాలన చూసాం.. ప్రస్తుతం అభివృద్ధి పాలను చూస్తున్నామని రాష్ట్రంలో ఎక్కడ గత పాలకుల్లాగా కక్ష సాధింపులుగాని, పోలీసు కేసులు గాని, ఎవ్వర్నీ ఇబ్బందులు పెట్టిన పరిస్థితులు లేవన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోతున్న తరుణంలో ముఖ్యమంత్రి యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ఆరు లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చారని రామాయపట్నంలో లక్ష కోట్లతో పెట్రోలియం సంస్థలను నెలకొల్పనున్నారని తెలిపారు. పరిశ్రమలతో నెల్లూరు జిల్లా వాసులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రాజకీయాల కతీతంగా అందరినీ సమానంగా చూడాలని మంత్రి నారాయణ చెప్పడం జరిగిందని అందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, టిడిపి నగర ఇన్‌చార్జ్ మామిడాల మధు, స్థానిక ఆరో డివిజన్ కార్పొరేటర్ మద్దినేని మస్తానమ్మ, టిడిపి, బిజెపి జనసేన ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి చెడ్డ పేరు తెస్తున్న టీడీపీ నాయకులు

### వీరిపై దృష్టి సారించాలని పట్టణ ప్రజలు వినతి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులు ఇన్చార్జిలు ఎమ్మెల్యే పేరు చెప్పుకొని అనేకమైన అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తుండడం ఈ విషయంపై కావలి పట్టణంలో అనేక ప్రాంతాల్లో చర్చించుకోవడం విశేషం. కావలి పట్టణంలో ఒక వార్డులో నివసిస్తున్న పేద ప్రజలకు ఒక వ్యక్తి ఒక స్థలాన్ని గత ఐదు సంవత్సరాల క్రితం కొన్నారు.. అయితే ఇప్పుడు ఆ స్థలాన్ని దగ్గరకు పోతే అది నకిలీ ధృపత్రాలు సృష్టించి ఆ పేద వారికి అమ్మడంతో మోసపోయామని తెలుసుకొని ఏ విధంగానైనా కావలి ఎమ్మెల్యే సహాయం చేస్తారని ఉదయం నుంచి ఆయన కోసం ఎదురుచూసి చివరికి ఏదో ఒక రకంగా ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లి తమకు జరిగిన విషయాన్ని చెప్పడంతో వారు కూడా విషయాన్ని తెలుసుకొని మోసపోయారని చెప్పి పోలీస్ అధికారులకు చరవాణి ద్వారా సమాచారాన్ని అందించి వీరికి న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్‌కు పంపడం జరిగింది. అయితే అక్కడ పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయంటే ఒక వార్డుకు సంబంధించిన ఇన్‌చార్జ్ అదే పార్టీకి సంబంధించి వచ్చి మోసం చేసిన వారికి అండగా నిలిచారు. చివరికి మోసపోయిన బాధితులు తమ బాధను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఏదో ఒక రకంగా ఎమ్మెల్యే చెప్పారు. పోలీసులు న్యాయం చేస్తారని ఎదురు చూస్తున్నారు. ఒకే పార్టీలో ఉంటూ.. కొన్ని శక్తులు ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా పని చేస్తున్న కొంతమందిపై దృష్టి సారించాలని కావలి పట్టణ ప్రజలు మేధావులు తమ మనసులోనే బాద వ్యక్తపరుస్తున్నారు. ఇదే కాకుండా ఇంకా ఇలాంటివి ఎన్నో కార్యక్రమాలకు వ్యతిరేకంగా పాల్పడుతుండం విశేషం.

## ఆదివారమే శ్రీ పంచమి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఆదివారమే అనగా ఈనెల రెండవ తేదీన శ్రీ పంచమి జరుపుకోవాలని జ్యోతిష శిరోమణి డాక్టర్ జీవీబీ మురళీకృష్ణ అన్నారు. శనివారం ఆయన ఈ విషయంపై మాట్లాడారు. ఆ రోజే మాఘశుద్ధ పంచమిఘడియలు అని ఈ ఘడియలు ఉదయం 9.15 నిమిషాల నుండి ప్రారంభమవుతున్నట్లు పేర్కొన్నారు. దీనినే శ్రీ పంచమి లేదా వసంత పంచమిగా పిలవబడుతుందనితెలిపారు. ఉదయం 9.15 నిమిషాల నుండి 11.20 నిమిషాల మధ్య సరస్వతి పూజ జరుపుకోవడం చాలా మంచిదని జ్యోతిష శిరోమణి పేర్కొన్నారు. విద్యాభ్యాసంలో వెనుకబడిన పిల్లలతో పాటు బుద్ధి మాంద్యం కలిగిన పిల్లలను పూజలో కూర్చోబెట్టడం వల్ల మంచి ఫలితాలు కలుగుతాయని ఆయన అన్నారు. ప్రతి కుటుంబంలో సరస్వతి పూజ నిర్వహిస్తూ సరస్వతి ధ్యాన శ్లోకాలు పఠిస్తూ పాయసం నివేదన చేయాలని జ్యోతిష శిరోమణి తెలియజేశారు.

## తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోండి

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఇంజనీర్ ఇన్ చీఫ్ డి.మరియన్న సూచించారు. ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల కార్పొరేషన్ లు, మున్సిపాలిటీల ఇంజనీర్లతో సమీక్ష సమావేశాన్ని నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంజనీర్ ఇన్ చీఫ్ మాట్లాడుతూ.. ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు, తాగునీటి పైప్ లైన్లు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు తదితర నీటి సరఫరాకు సంబంధించిన వాటిని పరిశీలించి అవసరమైనచోట్ల మరమ్మతు పనులు చేయించాలని సూచించారు. రోడ్లపై ఏర్పడిన గుంతలను గుర్తించి అన్నిచోట్ల ప్యాచ్ వర్క్ పనులను పూర్తి చేయాలని, అవసరమైనచోట్ల సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అమృత్ పథకం అమలు




తీరును అందరూ పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ సర్కిల్ నెల్లూరు సూపరింటెండెంట్ ఇంజనీర్ టి.మోహన్, నాలుగు జిల్లాల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి

**కావలి, మేజర్‌న్యూస్ :** 27వ వార్డు వైసిపి సీనియర్ నాయకులు, ఇన్చార్జ్ కీర్తిశేషులు మాజీ మంత్రి కలికి యానాదిరెడ్డి తమ్ముడు కలికి శ్రీనివాసులరెడ్డి నూతన గృహం నిర్మించుకొని శనివారం గృహప్రవేశం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డిప్రతాప్ రెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. వారి ఆహ్వానాన్ని అందుకొని గృహప్రవేశంలో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి హాజరయ్యి, కుటుంబ సభ్యులతో కొద్ది నిమిషాలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# 52వ డివిజన్ ఇన్‌చార్జ్‌గా మహబూబ్ బాషా




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సిటీ నియోజక వర్గంలో 52వ డివిజన్ నుంచి మహబూబ్ భాష ఆధ్వర్యంలో పెద్దఎత్తున యువత శనివారం నెల్లూరు రాంజీ నగర్ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 52వ డివిజన్ నుంచి 200 మంది వరకు కార్యకర్తలు హాజరై డివిజన్ ఇన్‌చార్జ్‌ని ఎంపిక చేసుకోవడం జరిగింది. అనంతరం డివిజన్ ఇన్‌చార్జ్‌గా మహబూబ్ బాషా పేరును ప్రకటించారు. ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డితోపాటు పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహబూబ్ బాషాకి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కష్టపడి పని చేసే మనస్తత్వం అందరిని కలుపుకుపోయే స్వభావం ఉన్న మహబూబ్ బాషాని 52వ డివిజన్ ఇన్‌చార్జ్‌గా ఎంపిక చేశామని తెలిపారు. పార్టీ కార్యక్రమాలను డివిజన్‌లో ప్రతి గడపగడపకు తీసుకువెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. కార్యకర్తలకు, ప్రజలకు ఏ సమస్య వచ్చినా వారికి అందుబాటులో ఉంటూ పరిష్కార దిశగా ముందుకు సాగాలని తెలియజేశారు. డివిజన్‌లో మిగిలిన నాయకులకు కూడా జిల్లా రాష్ట్రస్థాయి కమిటీలలో ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. అనంతరం మహబూబ్ బాషా మాట్లాడుతూ.. పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఇచ్చిన బాధ్యతలను అంకితభావంతో పనిచేసి వైయస్ఆర్సీపీ కార్యకర్తలకు అండగా ఉంటూ డివిజన్‌లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. తనకు అన్ని విధాల సహకరించిన డివిజన్ నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెన్నాయిపాలెంలో రెవెన్యూ సదస్సు



- భూములు ఇచ్చేది లేదని తేల్చి చెప్పిన రైతులు
- వెనుదిరిగిన అధికారులు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండల పరిధిలోని చెన్నాయిపాలెం గ్రామంలో శనివారం రామాయపట్నం ఓడరేవుకు అనుబంధంగా ఏర్పాటు అయ్యే పరిశ్రమల స్థాపనకు భూ సేకరణలో భాగంగా రెవెన్యూ అధికారులు గ్రామస్తులను మీ భూములకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహారం రేటు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మొత్తం చెన్నైపాలెం గ్రామంలో దాదాపు 2వేల ఎకరాలకు పైగా భూములు ఉన్నాయి. ఈ భూములను భూసేకరణలో భాగంగా ధర నిర్ణయించడానికి రెవెన్యూ, మ్యారిటన్ బోర్డ్ అధికారులు గ్రామానికి వచ్చి గ్రామసభ ద్వారా గ్రామస్తుల నిర్ణయాన్ని తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధికారిక రేటు ప్రకారం మెట్ట భూమికి 12 లక్షల 58,000 గానూ, మాగాణి 16 లక్షల 50 వేలుగాను ధర తెలపడంతో గ్రామస్తులు ఆవేదనతో మా భూములు ఇవ్వమని ప్రాణాలు పోయినా ఇచ్చే ప్రసక్తే లేదు అని తెగేసి చెప్పారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, గతంలో 2020, 22 సంవత్సరంలో 30 లక్షలకు అమ్మినట్టు తెలిపారు. మరో రైతు ప్రసాద్ మాట్లాడుతూ.. మా పొలాలు రెండు పంటలు పండే పొలాలు అని ఒక్కో ఎకరం మీద సంవత్సరానికి లక్ష ఆదాయం తీసుకుంటాము. అదేవిధంగా 25 సంవత్సరాల క్రితం మా ఊరి పొలము ఒక ఎకరా అమ్మితే కావలిలో మూడు ఎకరాల పొలం కొనేవారమని ఈ విషయాలన్నీ గమనించి మీరు నిర్ణయాలు తీసుకోవాలని తెలియజేశారు. మా రెండు పంచాయతీల్లో కలిపి పదివేల కుటుంబాలు ఉన్నాయని, ఈ పదివేల కుటుంబాలు రోడ్డున పడతాయని అందువలన మా భూములు ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డిఓ వంశీకృష్ణ, కావలి తహసిల్దార్ పి.శ్రావణ్ కుమార్ మ్యారిటరీ బోర్డ్ అధికారులు గ్రామస్తులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల విలీనాన్ని నిలిపివేయాలి : యుటీఎఫ్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం జివో 117 రద్దు పేరుతో పాఠశాలలను విలీనం చేసే విధానాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ప్రభుత్వం ఈ ఆలోచనను విరమించుకోవాలని యుటీఎఫ్ నాయకులు కోరారు. ఆత్మకూరులోని ఎంఈఓకు వారు శనివారం ఈమేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ప్రభుత్వం గ్రామపంచాయతీకి ఒక ఆదర్శపాఠశాల పేరుతో రాష్ట్రంలో అన్ని పాఠశాలలను విలీనం చేసి 1, 2వ తరగతులను కొనసాగించాలన్న ప్రతిపాదన చేస్తుందన్నారు. ఈ విధానం వలన సామాజికంగా వెనుకబడిన పిల్లలు ఎంతగానో నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. పాఠశాల విలీనం వలన పాఠశాలల మధ్య దూరం పెరిగి పిల్లలు బడికి రాలేని పరిస్థితి ఏర్పడవచ్చన్నారు. జాతీయ రహదారులు, రోడ్లు, వాగులు, వంకలు దాటే పరిస్థితి ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. ఉర్దూమీడియం పాఠశాలలను విలీనం చేయడం వలన విద్యార్థులను ఉర్దు భాషకు దూరం చేసినట్లవుతుందన్నారు. ఏఈ స్కూల్స్ ఉన్నత పాఠశాలలకు దూరంగా ఉన్నాయని, దాంతో డ్రాపవుట్స్ పెరిగే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఎక్కువ పాఠశాలల్లో 1,2 తరగతులు మాత్రమే నిర్వహిస్తే ప్రజలు ఆ పాఠశాలలను విశ్వశించడం లేదన్నారు. అలాంటి పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తక్కువగా ఉంటుందన్నారు. విద్యాశాఖాధికారులు పాఠశాలల విలీనం వలన ఏర్పడే అవాంతరాలను పరిగణనలోకి తీసుకొని విలీన ప్రక్రియ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.గంగాధర్, జిల్లా పూర్వకార్యదర్శి శివప్రసాద్‌రావు, మండల అధ్యక్షుడు మోహన్‌రావు, సీనియర్ నాయకులు ఎండీ రియాజ్, రంతుజానీ, మురళీకృష్ణ, కాలేషా, పీఎస్ మస్తాన్, జిలాని తదితరులు పాల్గొన్నారు.

## ఫించన్ల పంపిణీని పరిశీలించిన డీఆర్‌డీఏ పీడీ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్‌పేట మండలంలోని హసనాపురం గ్రామంలో నిర్వహిస్తున్న సామాజిక ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని నెల్లూరు డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో సచివాలయ సిబ్బంది ఇంటింటా తిరిగి అందజేస్తున్న సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి గ్రామంలో కొన్ని ఇళ్లకు వెళ్లి పెన్షన్లను డీఆర్‌డీఏ పీడీ అందజేశారు. ప్రతినెల 1వ తేదీన పెన్షన్ దారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసన్నకుమారి, ఏపీఎం సతీష్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా పోటీలకు ప్రత్యేక బస్సులు



**కావలి, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా పారాస్పోర్ట్స్ ఆధ్వర్యంలో గుంటూరులో జరిగే క్రీడా పోటీలకు నెల్లూరు నుండి గుంటూరుకి వెళుతున్న సందర్భంగా మార్గం మధ్యలో కావలి పారా స్పోర్ట్స్ అధ్యక్షులు టీసీ మాల్యాద్రి, సిఆర్సి అధ్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సు వస్తుల్లో వెళుతున్న 35మంది దివ్యాంగ క్రీడాకారులలకు ఆర్డిఓ కార్యాలయం దగ్గర బస్సులు ఆపి వారికి ప్రత్యేక అభినందనలు తెలిపి, వారికి కావలసిన ఆహారాన్ని, పానీయాలను అందించి ధైర్యంతో నింపారు. నెల్లూరు జిల్లా క్రీడల్లో విజయాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనిభాష గౌరవ అధ్యక్షులు షేక్. ఖాదర్బాషా, గౌరవ సలహాదారుడు మొగల్ సిరాజ్, రతమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ప్రసాద్రావు, కటారి యాదగిరి పూల చానా క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కార్యాలయంలో నెల్లూరు జిల్లా వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పముజుల హరి, నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు చప్పరం మల్లికార్జున ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కాటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా దేవాంగ సంఘ అధ్యక్షులు మన్యం సతీష్, ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు అప్పలరావు జిల్లా చేనేత నాయకులు పప్పు నారాయణ, చంద్రశేఖర్, నెల్లూరు జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు పులి రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్నకు షాకుల మీద షాకులు





**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు వవ్వేరుకు చెందిన మాజీ వైస్ చైర్ పర్సన్ కోటంరెడ్డి లలితమ్మ, ఆమె భర్త కోటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి వైసీపీని వీడి టీడీపీలో శనివారం ఉదయం ప్రశాంతమ్మ ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

# వీఎస్‌యూలో ఇండస్ట్రీ-ఇన్‌స్టిట్యూట్ సమావేశం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి యూనివర్సిటీ స్థానిక పరిశ్రమలతో కలిసి ఇండస్ట్రీ-ఇన్‌స్టిట్యూట్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. సమావేశానికి యూనివర్సిటీ కులపతి ప్రొఫెసర్ ఎస్.విజయభాస్కర్‌రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య సహకారం ద్వారా కొత్త ఆవిష్కరణలు, నైపుణ్యాల అభివృద్ధికి అవకాశాలు విస్తరిస్తాయని తెలిపారు. పరిశీలనాత్మక నైపుణ్యాలు, వాస్తవ సమస్యలపై పరిశోధన చేయడం, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలను రూపకల్పన చేయడం ద్వారా విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు సిద్ధం చేయడం వంటి అంశాలు ముఖ్యమైనవని పేర్కొన్నారు. అలాగే పరిశ్రమల ప్రతినిధులు బోర్డు ఆఫ్ స్టడీస్ (బీఓఎస్) సభ్యులుగా, ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్‌గా చేరాలని, తద్వారా పరిశ్రమ, విద్యా సంస్థల మధ్య నైపుణ్యాల లోటును తీర్చేలా సహకరించాలని ఆహ్వానించారు. పరిశ్రమలు తక్షణమే మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనిచేసే అవకాశాలు ఉన్నప్పుడు, విద్యాసంస్థలు దీర్ఘకాలిక ప్రయోజనాలపై ఆధారపడి మూలాధార పరిశోధనలకు ప్రాధాన్యత ఇస్తాయని చెప్పారు. పరిశ్రమలు విద్యాసంస్థల నైపుణ్యాన్ని ఉపయోగించుకుని కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేయవచ్చని, విద్యాసంస్థలు తమ పరిశోధన ఫలితాలను వాస్తవ జీవితంలో అమలు చేసే అవకాశం పొందుతాయని ప్రొఫెసర్ తెలిపారు. ఇలాంటి భాగస్వామ్యాలు సమాజానికి ప్రభావం చూపే క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడంలో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీఎంఆర్ ఇండస్ట్రీస్, దొడ్ల డైరీ, అదానీ విల్మర్, ఎమామీ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్, పెన్‌వర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, హైటెక్ ఫార్మా, ఆల్ఫా బయాలాజికల్స్, ఎస్ఈఐఎల్ ఎనర్జీ, జెమిని ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల ప్రతినిధులు, రిజిస్ట్రార్ డా. కె.సునీత, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.హనుమారెడ్డి (ఐసీ), ప్రొఫెసర్ టీ.వీరా రెడ్డి, ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ సైన్సెస్, కామర్స్, మేనేజ్‌మెంట్ డీన్లు, డిప్యూటీ రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్‌లు సమావేశంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటూరి సమక్షంలో టీడీపీలోకి పలువురు చేరిక




**కందుకూరు, మేజర్‌న్యూస్ :** కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 5వ వార్డు బృందావనం కాలనీకి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు దాసరి మాలకొండయ్య, గుడ్లూరు మండలం పరకొండపాడు పంచాయతీ అగ్రహారం నుంచి పులి మహేంద్ర, పులి నారాయణ పులి మన్మథరావు, పులి హరిచంద్రప్రసాద్, పులి మనో పులి మాలకొండయ్య, గంధం మాలకొండయ్య, కొండారెడ్డి పాలెం గ్రామానికి హరికృష్ణ కుటుంబాల వారు వైసిపి పార్టీకి రాజీనామా చేసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన 15 కుటుంబాల వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలో చేరిన వారికి సుమిచిత స్థానం ఉంటుందని, పాత కొత్త నాయకులందరూ కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, కందుకూరు నియోజకవర్గంలో ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు నియోజకవర్గం అభివృద్ధికి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వారి అభివృద్ధిలో పాలుపంచుకునేందుకు మేమంతా తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని పార్టీలో చేరిన నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, తలతోటి మస్తాన్, చనమాల శ్రీధర్ పులి నాగరాజు, శ్యామ్, శీను, ఏపూరి కృష్ణ, వడ్డెళ్ళ రవిచంద్ర, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌ను పరిశీలించిన సీఐ గంగాధర్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ట్రాఫిక్‌ను శనివారం స్తానిక సీఐ జి.గంగాధర్ పరిశీలించారు. ప్రధానరహదారిపై, మున్సిపల్ బస్టాండు వద్ద ఆయన పరిశీలించారు. మున్సిపల్ బస్టాండువద్ద ఆటోలు ఎక్కడబడితే అక్కడే నిలుపుతుంటారు. బస్సులకు అడ్డంగా పార్కింగ్ చేస్తుంటారు. వాటన్నింటిని ఆయన పరిశీలించారు. ఆటోవాలాలతో ఆయన మాట్లాడారు. ఆటోలను సులభ్‌కాంప్లెక్స్ వద్ద హద్దులు చూపినచోటనే పార్కింగ్ చేసుకోవాలని ఆయన సూచించారు. బస్సులు, ఇతర వాహనాలకు అడ్డంగా నిలుపరాదని, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలని ఆయన సూచించారు. వాహనాలను ట్రాఫిక్ స్థంభించేలా నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ గంగాధర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.




## పుట్టినరోజు సందర్భంగా దుప్పట్లు పంపిణీ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో వెంకటసుబ్బయ్య తన కుమారుడు పంటి వైద్యులుగా పని చేయుచున్నా.. వారి పుట్టినరోజు సందర్భంగా శనివారం అంగలు ఆర్భాటాలకు పోకుండా వికలాంగుల కాలనీలలో వికలాంగులకు వారికి కావలసిన నిత్యవసర వస్తువులు, దుప్పట్లు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వికలాంగుల నాయకుడు మండవ వెంకట్రావు మాట్లాడుతూ.. వికలాంగులకు పుట్టినరోజు సందర్భంగా మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా ఆర్భాటాలకు పోకుండా మాలాంటి పేద వికలాంగులకు సహాయం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫించన్లు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం కొరుటూరు గ్రామపంచాయతీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం ఫిబ్రవరి ఒకటవ ఉదయం 6:30 నుంచి ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో టీడీపీ ఇందుకూరుపేట మండల అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి రావెళ్ల వీరేంద్ర నాయుడు సచివాలయ సిబ్బందితో కలిసి అవ్వ తాతలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు.

## ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పర్యటన వివరాలు



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదివారం (02/02/2025) కార్యక్రమ వివరాలను టీడీపీ మండల అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి రావేళ్ల వీరేంద్ర నాయుడు తెలియజేశారు. ఉదయం 10:30 గంటలకు, ఇందుకూరుపేట మండలంలోని, గంగపట్నం పంచాయతీ నందుగల, శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ఘనంగా నిర్వహించనున్న 'మహా కుంభాభిషేకం, ధ్వజారోహణ' కార్యక్రమంలో పాల్గొంటారు అని తెలిపారు. కోవూరు నియోజకవర్గం లోని తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి కుటుంబ సభ్యులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామని ఆయన పిలుపునిచ్చారు.

## అవార్డు గ్రహీత సీఐకు సత్కారం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు సీఐ జి.గంగాధర్ ఇటీవల భారతగణతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ సీఐ అవార్డు పొందగా ఆయనను అభినందిస్తూ మంత్రి ఆనం అభిమానయువత ఘనంగా సన్మానించారు. అనంతసాగరం మండలం గౌరవరంకు చెందిన రాష్ట్రదేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అభిమాన యువకులు సిఐ గంగాధర్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అవార్డు పొందడం సంతోషదాయకమని, ఇంకా మరింతగా ప్రజలకు మెరుగైన సేవలందించి రాష్ట్ర స్థాయి అవార్డు కూడా పొందాలని వారు ఆకాంక్షించారు. అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించే అధికారులకు తప్పకుండా గుర్తింపు అభిస్తుందనేందుకు సిఐ గంగాధర్ ఉదాహరణ అని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రమణ, రాంబాబు, అగ్ని, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం తనిఖీ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండలం జి.చెరువు పల్లెలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని ఎంఈఓ-2 తోట శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం సీఆర్డీ కార్యాలయం నుంచి వచ్చిన డీఆర్పీ కళ్యాణ్‌తో కలిసి పలు అంశాలపై ఆడిటింగ్ నిర్వహించారు. ప్రతి రోజు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# చలివేంద్రం ప్రారంభించిన తహసిల్దార్ శ్రావణ్ కుమార్

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి మండల రెవెన్యూ కార్యాలయం, సబ్ రిజిస్టర్ కార్యాలయం, అగ్రి కల్చర్, రూరల్ పోలీస్ స్టేషన్, సబ్ జైలు ఇవన్నీ ఒకే ప్రాంగణంలోనే ఉన్నాయి. నిత్యం ఇక్కడికి వందల సంఖ్యలో మహిళలు పురుషులు యువకులు యువత చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అనేకమైన పనుల మీద వస్తుంటారు పోతుంటారు కానీ ఇక్కడ కొన్ని సంవత్సరాలుగా కనీస వసతులు కూడా కల్పించలేని పరిస్థితిలో ప్రభుత్వ అధికారులు ఉన్నారు. అయితే ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కావలి పట్టణంలో నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రావణ్ కుమార్ అక్కడ పరిస్థితులను పరిసర ప్రాంతాలను గమనించి నిత్యం ఇంత మంది ప్రజలు వస్తుంటే కనీస అవసరాలు కూడా తీర్చలేని స్థితిలో ఉన్నామా.. అనే ఆలోచనతో తాను ఒక మంచి ఆలోచనతో అక్కడ పాడుబడిపోయిన బావి ఎన్నో సంవత్సరాల నుంచి నిరుపయోగంగా ఉంది. ఆ ప్రదేశం అంతా పూల మొక్కలతో సుందరవనంగా తీర్చిదిద్దాడు. అలాగే వర్షం వస్తే ఆ కార్యాలయంలో గొడుగు పట్టాల్సిందే, ఎందుకంటే వర్షం వచ్చినప్పుడు ఆ కార్యాలయం



లోపల చినుకులతో నిండిపోతుంది.. ఫైల్స్ తడిసి పోతాయి.. పట్టించుకున్న అధికారులే లేరు. ఈ తహసిల్దార్ రాగానే కార్యాలయం పైన ఆ చివరి నుంచి ఈ చివరి వరకు ప్లాస్టిక్ పట్టుతో కట్టి దాన్ని తాడు వేసి టెంపరరీగా దాన్ని వర్షం కురవకుండా చినుకులు లోపలికి రాకుండా నివారించగలిగే పనులు చేయడం జరిగింది. అలాగే శనివారం తహసిల్దార్ కార్యాలయంలో ఒక చలివేంద్ర ఏర్పాటు చేసి నిత్యం ప్రజలు వస్తుంటారు.. పోతుంటారు.. కనీసం వారి దాహార్తి నైనా తీర్చాలని ఉద్దేశంతో సిబ్బందితో కలిసి చలివేంద్రం ఏర్పాటు చేశారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ.. రూరల్ ప్రాంతాల నుంచి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చేస్తున్న సేవకు ప్రజలు తోటి సిబ్బంది ఉన్నతాధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కావలి పట్టణంలో ఏ ప్రాంతంలోనైనా ఏ కూడలిలోనైనా ఇదే చర్చ జరగడం విశేషం.

# లక్ష్మీ నరసింహున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి



- భక్తులు అందుతున్న వసతులపై అధికారులతో సమీక్ష
- ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులు పరిశీలన

**కందుకూరు, మేజర్‌న్యూస్ :** వలేటివారిపాలెం మండలం మాలకొండ గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ వేద పండితులు, అధికారులు ఎమ్మెల్యేకి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యేకి వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ.. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దర్శనం ఏర్పాట్లు చేయాలని, అన్నదాన ప్రసాద కేంద్రంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని చెప్పారు. అక్కడ జరుగుతున్న పలు అభివృద్ధి పనులు పరిశీలించి అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సాగర్ బాబు వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు కాకుమాని హర్ష, వడ్డెళ్ళ రవిచంద్ర, కామినేని అశోక్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రత్యేక కార్యక్రమాల్లో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు తట్టువర్తి రమేష్

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షునిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సూచనల మేరకు కట్టుబట్టి రమేష్ ఎన్నికయ్యారు. కావలి పట్టణంలో గట్టు రమేష్ పట్టణ అధ్యక్షునిగా ఎన్నికై ఆర్యవైశ్యుల్లోనే కాకుండా పట్టణంలో అనేక మందిని తన అభిమానులుగా సంపాదించుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో విరివిగా పాల్గొంటూ, ఆర్యవైశ్య పేదలు అనారోగ్యంతో వైదశాలలో బాధపడుతున్నప్పుడు వైద్యశాలకు వెళ్లి తనకు తోచిన సహాయాన్ని అందిస్తూ ఆర్యవైశ్యుల్లోనూ ఇతరులకు సహాయం చేయడంలో తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్నారు. అలాగే పొట్టి శ్రీరాములు జయంతి,వర్ధంతి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని తన సొంత నిధులతో ఖర్చుపెట్టి ఒక రూపు తీసుకొచ్చిన ఘనత కూడా



పట్టణ అధ్యక్షుడి చలువె, అలాగే గాంధీ వర్ధంతి, జయంతి కార్యక్రమాలలో విరివిగా పాల్గొంటూ, ఆర్యవైశ్యులకి అండగా ఉంటూ ప్రతి విషయాన్ని సమస్యలను కావలి ఎమ్మెల్యే దగ్గర తీసుకెళ్లి వారి సమస్యలకు పరిష్కారం మార్గం చూపుతున్నారు. అలాగే శుక్రవారం జరిగిన వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణానికి పట్టు వస్త్రాలు సమర్పించి పది లక్షల విరాళాన్ని ప్రకటించడం కావలి పట్టణ ఆర్యవైశ్యులు, పట్టణ ప్రజలు అలాగే ఎంతోమంది తన అభిమానులు, భక్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఆర్యవైశ్యులకు చేసింది ఏమీ లేదని, ఆర్యవైశ్యులు అందరూ కలిసికట్టుగా ఉండి సమస్యలపై పోరాడేందుకు సిద్ధపడాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోజును రాష్ట్ర ప్రభుత్వం అధికారిక కార్యక్రమంగా ప్రకటించిన సందర్భంగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షునిగా ఆర్యవైశ్య తరపున ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆర్యవైశ్య సామాజిక వర్గం పట్ల ఒక ప్రత్యేక ఆదర అభిమానాలు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారని, తమ ఆత్మ గౌరవాన్ని మరింత ఇనుమడింప చేస్తున్నారని కొనియాడారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వకండి : ఎస్ఐ



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండల పరిధిలోని ప్రజలకు బిట్రగుంట ఎస్ఐ బోజ్యా నాయక్ పలు హెచ్చరికలు చేశారు. తల్లిదండ్రులు మైనర్లు అయిన వారి పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని భారీ మొత్తంలో చలనాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా శనివారం తిప్ప జాతీయ రహదారి కూడలి వద్ద వాహన తనిఖీలు చేపట్టిన బిట్రగుంట ఎస్ఐ వాహనాలు నడుపుతున్న మైనర్లకు మరో మారు లైసెన్ లేకుండా వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఇంటి వద్దకే పెన్షన్ నగదు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మేజర్ పంచాయతీలో శనివారం తెల్లవారుజాము నుండి అర్హులకు ఫించన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అధికారులు స్థానిక టీడీపీ నాయకులు. ఈ కార్యక్రమంలో బోగోలు పంచాయతీ సెక్రటరీ జహీర్, బోగోలు మండలం టీడీపీ పార్టీ కన్వీనర్ మాలెపాటి నాగేశ్వరరావు, బోగోలు గ్రామ పంచాయతీ టీడీపీ ఇన్‌చార్జ్ చిలకపాటి వెంకటేశ్వర్లు, విశ్వనాధరావుపేట టీడీపీ నాయకులు లేలపల్లి సుధీర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీవో 117 ఉపసంహారణపై సమీక్ష సమావేశం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ జీవో నెంబర్ 117పై శనివారం బిచ్చంపల్లి పాఠశాల సముదాయ చైర్మన్ షేక్ నాయబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జీవో నెంబర్ 117 ఉపసంహరణపై బుజ్జంపల్లి పాఠశాల సముదాయ పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సమీక్ష సమావేశం నిర్వహించడం అయినది. ఈ సమీక్షా సమావేశం నందు ముఖ్యఅతిథిగా ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు పాల్గొని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించుట గాను పాఠశాలలు, పాఠశాలల సముదాయాలు పునర్వ్యవస్థీకరణ చేయడం జరిగిందని. ఈ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఫౌండేషన్ పాఠశాలలు, బేసిక్ పాఠశాలలు, మోడల్ ప్రాథమిక పాఠశాలలు, హై స్కూల్స్ ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ పరిధిలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## టెన్త్, ఇంటర్ విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నేడే

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ వసతిగృహాల్లో ఉంటున్న పదవతరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పబ్లిక్‌పరీక్షలకు సమాయత్తపరిచే మోటివేషన్ తరగతులను ఆదివారం స్తానిక ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజిలో నిర్వహిస్తామని స్తానిక సహాయసాంఘిక సంక్షేమాధికారి కె.బ్రహ్మానందాచారి పేర్కొన్నారు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించే లక్ష్యంగా ఈ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఆత్మకూరు, ఉదయగిరి సహాయ సాంఘిక సంక్షేమాధికారుల పసరిధిలోని టెన్త్, ఇంటర్ విద్యార్థులకు ఈ తరగతులు నిర్వహిస్తామన్నారు. పాఠ్యాంశాల నిపుణులచే తరగతులు జరుగుతాయన్నారు. ఈకార్యక్రమానికి స్తానిక ఆర్డీవో, జిల్లా సాంఘికసంక్షేమాధికారిలు హాజరవుతారని బ్రహ్మానందాచారి పేర్కొన్నారు.

# ఇచ్చిన మాటకు పట్టుబడి పింఛన్లు ఇస్తున్నాం

## అధికార పార్టీ నాయకులు షేక్ అలీముత్తు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తుందని బ్రహ్మదేవి గ్రామపంచాయతీ అధికార పార్టీ నాయకులు, మండల మైనార్టీ సీనియర్ నాయకులు షేక్‌అలీముత్తు అన్నారు. శనివారం ఈ పంచాయతీ పరిధిలోని గిరిజన కాలనీలో అధికారుల సమక్షంలో ఆయన పేదలకు సామాజిక పింఛన్లకు సంబంధించి నగదును పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఈ పింఛన్ సొమ్ములు అందజేశారు. అనంతరం మైనార్టీ నాయకులు మాట్లాడారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పార్టీ నాయకులు సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. చంద్రబాబు పాలన గురించి ఆయన లబ్ధిదారులకు వివరించారు. త్వరలోనే



సూపర్ సిక్స్ పథకాలు అమలు అవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో దోమలు ఫుల్..

# నివారణకు చర్యలు నిల్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణం మున్సిపాలిటీ అన్నపేరేకానీ జనాల అవస్థలు గురించి అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. మున్సిపల్ కేంద్రంగా ఉన్న ఆత్మకూరులో కోతులు, కుక్కలు, గోమాతల బెడద తీవ్రంగా ఉంటూ జనాలు ఆందోళనకు గురవుతూ తరచూ ఇబ్బందిపడుతున్నారు. ఇదిలా ఉండగా పట్టణంలో డ్రైనేజి వ్యవస్థ అస్థవ్యస్థంగా ఉండడం, పట్టణ మద్యలో పంటకాలువలు కూడా ఉండడంతో దోమలు విపరీతంగా ఉన్నాయి. జనాలు మెష్‌లు, దోమతెరలు తదితర ఎంతగా నివారణ చర్యలు చేపడుతున్నా దోమలు తగ్గడం లేదు. ఏళ్ళతరబడి పట్టణంలో బ్లీచింగ్ చల్లడం కానీ, ఫాగింగ్ చేయించడం కానీ, మలాథియాన్ పిచికారి చేయించడం కానీ లేనేలేదు. మున్సిపాలిటీలో ఏళ్ళ తరబడి దోమల నివారణకు మున్సిపాలిటీ తరపున చర్యలు లేకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తుంటారు. మున్సిపాలకులు ఈ దోమల నివారణ గురించి ఏమాత్రం ఆలోచించి కౌన్సిల్ సమావేశాల్లో చర్చించిన దాఖలాలు లేవు. అధికారులు కూడా ఈవిషయమై నిర్లక్ష్యంగా ఉన్నారన్న విమర్శలు అధికంగా ఉన్నాయి. ఎవరైనా ప్రముఖులు పర్యటించే సందర్భంగా రోడ్లపై బ్లీచింగ్ దర్శనమిస్తుందే తప్ప పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లించే పరిస్థితి లేదు. గతంలో ఫాగింగ్ చేయించడం, బ్లీచింగ్ చల్లించడం, మలాథియాన్ పిచికారి చేయించడం జరుగుతుండేది. నాలుగేళ్ళుగా అలాంటి పరిస్థితి లేదని సర్వత్రా విమర్శిస్తున్నారు. పాలకులపై కూడా విమర్శలు తీవ్రంగానే ఉన్నాయి. మరి పాలకులు, అధికారులు స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.



# కేంద్ర బడ్జెట్‌పై ఎంపీ వేమిరెడ్డి హర్షం

- బడ్జెట్‌లో పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల సంక్షేమానికి పెద్దపీట
- కేంద్ర పద్దులో ఏపీకి ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరం, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు
- అన్ని వర్గాలకు సమన్యాయం చేసే 'డ్రీమ్ బడ్జెట్' ఇది

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకునేలా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్.. అన్ని వర్గాలకు సమన్యాయం చేసిందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. సహకార సమాఖ్య స్ఫూర్తిని గౌరవిస్తూ పేదలు, మధ్య తరగతి ప్రజలు, రైతుల సంక్షేమానికి బడ్జెట్ పెద్దపీట వేసిందని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగత ఇన్‌కమ్ టాక్స్ పరిధిని 12 లక్షలకు పెంచడం చాలా పెద్ద నిర్ణయమని, మధ్య తరగతి వర్గానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎంఎస్ ఎంఈలు, చిన్న పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తూ కేటాయింపును 5కోట్ల నుంచి 10 కోట్లకు పెంచడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపన జరుగుతుందన్నారు. అన్ని సంక్షేమ పథకాలకు నిధులను పెంచిన కేంద్ర ప్రభుత్వం, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో మరో అడుగు ముందుకేసిందని స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి మోదీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యత.. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెద్దపీట వేయడంపై ఎంపీ వేమిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యం ఇవ్వడంపై ఎంపీ వేమిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టిన కూటమి ప్రభుత్వానికి ఆయన అభినందనలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలు రాష్ట్రానికి నిధులు రాబట్టేలా చేశాయని వ్యాఖ్యానించారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, విశాఖ స్టీల్‌కు రూ.3,295 కోట్లు, విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్‌కి రూ.186 కోట్లు, ఏపీ ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ.162 కోట్లు సహా.. లెర్నింగ్ ట్రాన్స్‌ఫార్మేషన్ ఆపరేషన్‌కి మద్దతుగా రూ.375 కోట్లు, ఏపీలో రోడ్లు, వంతెనల ప్రాజెక్టుకు రూ.240 కోట్లు సహా ఏపీ ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు 2వ దశకు రూ.242.50 కోట్లు కేటాయించడం సంతోషకర విషయమన్నారు. అలాగే వికసిత్ భారత్ లక్ష్యాల్లో భాగంగా న్యూక్లియర్ ఎనర్జీ మిషన్‌తోపాటు భూరికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారని, తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్‌లో చేయూతనివ్వడం గొప్ప విషయమన్నారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్‌ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తూ.. మేకిన్ ఇండియా కోసం జాతీయ స్థాయి ప్రణాళిక రూపొందిస్తామని ప్రకటించడం ద్వారా స్వావలంబన సాధించే అవకాశం ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్‌లో ప్రాధాన్యమిచ్చారని, సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బడ్జెట్‌లో అదనపు నిధులు కేటాయిస్తామని చెప్పడం విద్యకు కేంద్ర ప్రభుత్వం ఎంత ప్రాధాన్యతనిస్తుందో అర్థం అవుతుందన్నారు.

## సీసీ కెమెరాలపై ప్రజలకు అవగాహన : ఎస్ఐ

**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలంలోని ఆదూరుపల్లి కూడలిలో స్థానిక దుకాణదారులకు ఎస్సై తిరుమలరావు సీసీ కెమెరాల ఏర్పాటు మీద అవగాహన కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాలు నేరాలను అరికట్టేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని, అవి దొంగతనాలు, మారణహోమాలు వంటి ఘటనలకు అడ్డుకట్ట వేయగలవని వివరించారు. దుకాణదారులు తమ వ్యాపార ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల భద్రత మెరుగుపడుతుందని, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడం సులభమవుతుందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యాపారస్తులు, స్థానికులు పాల్గొన్నారు. త్వరలోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు దుకాణదారులు సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు.

# సంక్షేమం అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం

- అవ్వా తాతలకు ఆర్థిక భరోసా కోసమే 3 వేలున్న పెన్షన్ మొత్తాన్ని 4 వేలకు పెంచారు
- భావి తరాల బంగారు భవిషత్తు కోసం చంద్రబాబు కష్టపడుతున్నారు
- అక్కా చెల్లెళ్లకు మూడు సిలెండర్లు ఇస్తామన్న మాటను నిలబెట్టుకున్నాం
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**బుచ్చిరెడ్డిపాళెం, మేజర్‌న్యూస్ :** జీవిత చరమాంక దశలో అవ్వా,తాతలకు ఆర్థిక భరోసా కల్పించాలన్న సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో 3 వేలున్న పెన్షన్ మొత్తాన్ని 4 వేలకు పెంచారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలియజేశారు. బుచ్చి మండలం విలియమ్స్ పేట గ్రామంలో సచివాలయ సిబ్బంతో కలిసి ఆమె ఇంటింటికి తిరిగి పెన్షన్లు అందచేశారు. ఆప్యాయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు విచారించారు. వివిధ సమస్యలపై స్థానికులు ఇచ్చిన వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలన అంంచే సామర్థ్యం ఒక్క చంద్రబాబు నాయుడుకే ఉందన్నారు. వ్యాంగులు సైతం



మరొకరిపై ఆధారపడకుండా గౌరవప్రదమైన జీవితం గడిపేందుకై గతంలో ఇస్తున్న మొత్తాన్ని రెట్టింపు చేసి 6 వేలు ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఖాళీ ఖజానా అప్పగించినా సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి అవాంతరాలు లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్టంలో ఐదేళ్లకు సరిపడా సంక్షేమం, అభివృద్ధికి చంద్రబాబు నాయుడుపునాదులు వేస్తున్నారన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో గ్రామీణాభివృద్ధి శాఖ పల్లెలను ప్రగతి బాట పట్టిస్తుందన్నారు. సచివాలయ అధికారులతో సమన్వయం చేసుకొని గ్రామాలలో సమస్యలపై స్థానిక నాయకులు దృష్టి సారించాలని కోరారు. ఏ సమస్య వున్నా నేరుగా తనను



సంప్రదించాలని నియోజకవర్గ ప్రజానీకానికి సూచించారు. విలియమ్స్ పేట సమస్యల పై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పందిస్తూ స్థానిక అంగన్వాడి సెంటర్ ప్రాథమిక పాఠశాలకు త్వరలో ప్రహరి గోడ నిర్మిస్తానని హామీనిచ్చారు. పాఠశాల ఆవరణం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బంని ఆదేశించారు. విలియమ్స్‌పేట సమీపంలో ఉన్న బుచ్చి నగర పంచాయతీకి చెందిన డంపింగ్ యార్డ్‌ను వేరే చోటకి తరలించాలన్న స్థానికుల ఫిర్యాదుపై ఆమె స్పందిస్తూ వీలైతే వేరే చోటకు తరలించడమా.. లేదంటే డంపింగ్ యార్డ్ చుట్టూ ప్రహరి గోడ నిర్మించి స్థానికులకు అసౌకర్యం లేకుండా చేస్తామన్నారు. కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, ఎంపీడీఓ శ్రీహరి, తహసీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు, టీడీపీ రూరల్, అర్బన్ మండల అధ్యక్షులు బత్తుల హరికృష్ణ, ఎంవి శేషయ్య, టీడీపీ నాయకులు పుట్టా సుబ్రమణ్యం నాయుడు, యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వైస్ చైర్మన్‌ల పోటీకి సై అంటున్న వైసీపీ

- బుచ్చిరెడ్డిపాలెంలో పోటీకి రెడీ
- నెల్లూరు కార్పొరేషన్‌లో రేపుతుది నిర్ణయం
- వైసీపీ సింబల్ మీద గెలిచి పార్టీకి ఓటు వేస్తారో లేదా ద్రోహులుగా మిగిలిపోతారోనని పేర్కొంటున్న వైసీపీ నేతలు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** ఫిబ్రవరి 3వ తేదీ జరగనున్న బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయతీ వైస్ చైర్ పర్సన్ల ఎన్నికల నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాన్ని కౌన్సిలర్లు, ముఖ్య నాయకులతో సమావేశమై నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, కాకాణి గోవర్ధన్ రెడ్డిలు చర్చించారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. జగనన్న ఆశీస్సులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీఫారం మీద గెలిచి, పార్టీ ఫిరాయించిన వారు తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గూటికి చేరి విధేయులుగా కొనసాగుతారో, ద్రోహులుగానే మిగిలిపోతారో తేల్చుకోవల్సిన సమయం ఆసన్నమైనదని తెలిపారుధర్మానికి, అధర్మానికి జరగనున్న ఎన్నికల్లో అధర్మం తాత్కాలికంగా విజయం సాధించినా, తుది గెలుపు మాత్రం ధర్మానిదే! అని కాకాణి పేర్కొన్నారు. స్థానిక కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ముఖ్యనాయకులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల ఒత్తిడితో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు పోటీలో అభ్యర్థులను నిలబెట్టేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది.

# రైతుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి



- పీఎస్ఆర్ గండిపాలెం రిజర్వాయర్ కాలువలకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్
- రైతు బిడ్డగా పీఎస్ఆర్ గండిపాలెం రిజర్వాయర్ అభివృద్ధికి కృషి చేస్తా
- జలాశయం వద్ద దివంగత మాజీ ఎమ్మెల్యే పొన్ను బోయిన చెంచురామయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తా
- ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గానికి వరప్రసాదిని అయిన పీఎస్ఆర్ గండిపాలెం రిజర్వాయర్ కుడి ఎడమ కాలు వలను ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ప్రాజెక్టు చైర్మన్ అడుసుమల్లి వెంకటసుబ్బయ్య, కాలువల అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, ఇరిగేషన్ శాఖ అధికారులు స్థానిక నాయకులతో కలిసి కుడి ఎడమ కాలువ గేట్లను ఎత్తి కాలువకు నీళ్లను వదిలారు. 15లక్షల రూపాయలతో కాలువ పూడిక తీత పనులను పూర్తి చేసి నీటిని వదిలి రైతాంగానికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. పీఎస్ఆర్ గండిపాలెం రిజర్వాయర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. ప్రాజెక్టు కట్టపై దివంగత మాజీ ఎమ్మెల్యే పొన్ను బోయిన చెంచురామయ్య విగ్రహాన్ని ప్రతిష్ట చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని, రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. యువ నాయ కుడు మంత్రి నారా లోకేష్ పరిశ్రమలను తీసు కొచ్చేందుకు తీవ్రంగా శ్రమి స్తున్నారని తెలిపారు. కాలువ పనులు పూర్తి చేసి నీటిని వదలడం ద్వారా 21 గ్రామాలకు సంబంధించిన సుమారు 4వేల ఎకరాలు సాగులోకి వస్తా యని తెలిపారు. ప్రాజెక్టు నీటిమట్టం 21అడుగులు ఉండగా దాని సామర్థ్యం 35 అడుగులు అన్నారు. అందుచేత పూర్తిగా ఆయుకట్టుకు నీటిని వదలలేని పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన మెట్ట ప్రాంత వరప్రసాదిని గండిపాలెం రిజర్వాయర్ రూపురేఖలు మారుస్తానని తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు మేళ తాళాల తో ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. పురోహితులు జల హారతినిచ్చి కాలువకు నీటిని వదిలారు. అనంతరం గండిపాలెం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అదే విధంగా అదే గ్రామంలోని మినీ గోకులాన్ని ఎమ్మెల్యే చేతుల మీదగా ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ వెంకటేశ్వర్లు, డిఈ చంద్రమౌళి ఏఈ వేణు ఉదయగిరి వరికుంటపాడుమండల కన్వీనర్లు చింతనబోయిన బయన్న, చంద్ర మధు, షేక్ రియాజ్, తుమ్మల కిరణ్, మాలపాటి చైతన్య, రెడ్డి బత్తిన ఉమా సాయిరాం, రెడ్డి బత్తిన నరసింహారావు, బొజ్జ శ్రీనివాసులు గడ్డం వెంకటేశ్వర్లు గడ్డం శ్రీను సందానే బొజ్జ నరసింహులు నల్లిపోగు నరసింహ సందాని, అడుసు మల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భక్తకోటి జయజయధ్వానాల నడుమ శ్రీకృష్ణ బలరామ రథయాత్ర

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఇస్కాన్ సిటీ ఆధ్వర్యంలో నెల్లూరులో శ్రీకృష్ణ బలరామ 12వ రథయాత్ర శనివారం కన్నుల పండువగా నిర్వహించారు. స్వామి అమ్మ వార్ల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఊరేగించారు. ఈ సందర్భంగా ఇస్కాన్ ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తజనం కోలాహలం నడుమ నెల్లూరులో రథయాత్ర వైభవంగా సాగింది. ఇస్కాన్ సిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మధ్యాహ్నం మూలాపేటలోని అలంకార్ సెంటర్ సమీపాన శ్రీ హనుమాన్ స్వామి విగ్రహం నుండి బయలుదేరి బారకాసు, పెద్ద బజారు, చిన్న బజార్ ములుమూడి బస్టాండ్, సంతపేట, ఏసీ బొమ్మ, గాంధీ బొమ్మ, విఆర్సి, కూరగాయల మార్కెట్, ఆర్టీసీ దగ్గర సర్వోదయ కాలేజీ గ్రౌండ్స్ వరకు యాత్ర సాగింది. ఇస్కాన్ ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, రథం లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. ఇస్కాన్ వారు భక్తులకు దారి పొడవునా ప్రసాదాలు, మంచినీరు వితరణ చేసినారు. భక్తుల హరేకృష్ణ హరే రామ నినాదాలతో రహదారులు మారుమ్రోగాయి. ఇస్కాన్ వారు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఇస్కాన్ వారు భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా దారి పొడవునా అన్ని



జాగ్రత్తలు తీసుకొని ఎవరికి ఏ ఇబ్బంది కలగకుండా దారి పొడవునా మంచి నీరు, ప్రసాదములు ఏర్పాట్లు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఇస్కాన్ ప్రతినిధులు రథయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. ముగింపు కార్యక్రమంలో భక్తులందరికీ ప్రసాద వితరణ చేసినారు. రథయాత్రలో ఇస్కాన్‌కు సంబంధించిన శుక్ దేవ్ స్వామి, డాక్టర్ వైష్ణవాగ్నీ సేవక్ దాస్, శ్రీనివాస్ శ్యామ్ దాస్, కీర్తిరాజ్ దాస్, కరుణా సింధు దాస్ పాల్గొన్నారు.


సూర్య



## విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

**9000118811, 9963827227**


## గండిపాలెంలో ప్రతిష్ఠ, విగ్రహాల గ్రామోత్సవం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండలంలోని గండిపాలెం జలాశయ ఆవరణలో ఆదివారం ప్రతిష్టించనున్న శ్రీ అభయాంజనేయ స్వామి, శ్రీ దత్తాత్రేయ స్వామి ప్రతిష్ఠ విగ్రహాలను శనివారం వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక వాహనంపై ఉంచి ఊరేగింపుగా ఉత్సవం నిర్వహించారు. భక్తులు కాయకర్పూర నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం ఉదయం విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## వేరుశనగ, మినుము పంటలు పరిశీలన



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం చెంచులక్ష్మి పురం, నాగలవరం గ్రామాల రైతులు వేరుశనగ మినుము పంటలను శాస్త్రవేత్త ప్రశాంతి, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ శాఖ అధికారి గీత, పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. వేరుశనగలు ఆకు ముడత పురుగు, లద్దె పురుగు నివారణకు వాడవలసిన మిశ్రమాలలో రైతులకు సూచించారు. సూక్ష్మధాతు లోప నివారణకు మల్టీకే పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల వ్యవసాయ అధికారిని ఎస్.విజయలక్ష్మి అగ్రికల్చర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.